


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

# సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- '**నేనే దైవం**' అనడం సరి కాదు.

  '**దైవ పదార్థమే నేను**' అని ఉండడమే సరి.

- భూమిలో ఉండే ఖనిజాలకు ఇచ్చినంత విలువ, మనం 'భూమి'కి ఇవ్వడంలేదు.

  మహనీయులకు ఇచ్చినంత విలువ, మనం '**దైవ** పదార్థాని' కి ఇవ్వడం లేదు.

- ' మేను ' నుండి బయటకు వస్తే అది - **సవికల్ప** సమాధి.

  ' నేను ' నుండి బయటకు వస్తే అది - **నిర్వికల్ప** సమాధి.

- పుట్టినప్పుడు పేరు ఉండదు., **ఊపిరి** తప్ప.

  పోయినప్పుడు ఊపిరి ఉండదు., **పేరు** తప్ప.

- మనతో పది మంది మాట్లాడుతున్నట్టు కనబడుతున్నప్పటికీ,

  అందరిలో ఉండి మాట్లాడేవాడు ఒకడే అనేది అర్థమైతే చాలు. **తత్వం** బోధపడ్డట్టే.

- అన్ని లోకాల్లోనూ, అన్ని కాలాల్లోనూ.,

  ఎట్టి మార్పు లేక ఉన్న **ఏకైక తత్వం** " నేను ".

- ఫలానా అనే 'అహంకార స్థితి'లో ఉండి ఏమి చేసినా " **కర్మ బంధము**" అవుతుంది.

  'నిరహంకార స్థితి'లో ఉండి ఏమి చేసినా " **కర్మ యోగం**" అవుతుంది.